## క్లుప్తంగా

### యూరియా గురించి ఆందోళన వద్దు

ఏలూరు (టూటౌన్): యూరియా గురించి రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ శాఖ ఏడీఏ వై సుబ్బారావు తెలిపారు. ఏలూరు డివిజన్ పరిధిలోని ఆర్‌బికేల్లో యూరియా 370 టన్నులు, సొసైటీల్లో 333 టన్నులు ప్రైవేటు డీలర్ల వద్ద 368 టన్నులు కలిపి మొత్తం 1071 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఎప్పటికప్పుడు అవసరాల మేరకు యూరియా సప్లై అవుతుందని, అవసరమైన చోట యూరియాను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. డీలర్లు వద్ద ఉన్న యూరియాను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు అవసరం మేరకు యూరియాను వినియోగించాలని కోరారు. యూరియా అధికంగా వాడితే చీడపీడలు అధికమై పెట్టుబడులు పెరుగుతాయని ఏడీఏ సుబ్బారావు సూచించారు.

### మహిళ ఆత్మహత్య కేసులో నలుగురి అరెస్ట్

ఏలూరు టౌన్: ఏలూరు రూరల్ పోణంగి ప్రాంతానికి చెందిన మహిళ కొందరు వ్యక్తులు వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన కేసులో నలుగురిని ఏలూరు రూరల్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... ఏలూరు శివారు పోణంగి ప్రాంతానికి చెందిన గంటా అరుణ అనే వివాహిత మహిళ ఇంటి స్థలం తమకు అమ్మాలంటూ వేధింపులకు గురి చేయడంతో ఈనెల4న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 6న మృతి చెందింది. ఈ కేసుకు సంబంధించి బాధితురాలు బతికిఉండగా ఆసుపత్రిలో స్టేట్‌మెంట్, బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఒక పార్టీ నాయకుడు గేదెల సూర్యప్రకాష్, అదే గ్రామానికి చెందిన ఎర్రపు ధనుంజయ, గేదెల నాగసత్యనారాయణ అలియాస్ చిన్ని, గంగయ్య ను రూరల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### చేనేత కార్మికులు ఐక్యంగా ఉండాలి

ఉంగుటూరు : చేనేత కార్మికులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరులో ఆ సంఘ సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దొంతంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలో 6500 మంది చేనేత కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. చేనేత సభ నిమిత్తం త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. పద్మశాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వానపల్లి నాగరాజు, చేనేత సంఘం నాయకుడు, ఎంపీటీసీ బండారు నాగరాజు, పద్మశాలి, దేవాంగ, కర్ణభక్తు కులస్తులు పాల్గొనారు.

### కొఠారు పరామర్శ

దెందులూరు : అనారోగ్యంతో బాధపడుతున్న దోసపాడు వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చమలమూడి ఏసుపాదంను మంగళవారం ఏపీ ఆయిల్‌ఫెడ్ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు తీసుకుని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, పార్టీ శ్రేణులు ఉన్నారు.

### సినీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

దెందులూరు: విజయవాడలో నూతనంగా టీవీ, నాటకరంగ సంస్థల చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న పోసాని కృష్ణమురళిని మంగళవారం కలిసినట్లు ఉభయగోదావరి జిల్లాల సినీ కార్మికులు, నాటక రంగ యూనియన్ అధ్యక్షుడు కాకర్ల శ్రీను ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సినీ కార్మికుల సమస్యలతో పాటు నాటకరంగ, కళాకారుల సమస్యలు పరిష్కరించాలని, వయోభారం ప్రాధాన్యతగా తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన కళాకారుల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని కృష్ణమురళి హామీ ఇచ్చినట్లు శ్రీను తెలిపారు.

# దేశం మెచ్చేలా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే ఆళ్ల నాని
- ఏలూరులో 77వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం



ఏలూరు పవర్‌పేట ప్రాంతంలో గడపగడపకూ కార్యక్రమంలో మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తోన్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: దేశం మెచ్చేలా సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పాలన సాగిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. ఏలూరులో 77వ రోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. నగరంలోని 34వ డివిజన్ 24వ సచివాలయం పరిధిలోని పవర్‌పేట ప్రాంతంలో ఇంటింటికీ వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. 34వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి సుమన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నానికి ఘన స్వాగతం పలికారు. ప్రతి ఇంటికీ వెళుతూ సంక్షేమ పథకాలు వస్తున్నాయా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అంటూ అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సాంకేతిక లోపంతో పథకాలు అందకపోతే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కంచి కామకోటి స్మార్త హేలాపురి సంస్కృత వేద పాఠశాల పండితులు, నిర్వాహకులు ఆళ్లనానికి పూర్ణకుంభ స్వాగతం పలికి, వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల నాని మాట్లాడుతూ పేదలకు మేలు చేయాలనే తపనతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ... చంద్రబాబు కుట్రలు చేస్తూ అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. టీడీపీ హయాంలో ఐదేళ్ల పాటు రూ.2.40లక్షల కోట్లు అప్పులు చేసిన చంద్రబాబు అప్పుడు పేదలకు అమలు చేసిన ఒక్క సంక్షేమ పథకాన్ని చెప్పగలరా ? అని ప్రశ్నించారు. నేడు సీఎం జగనన్న మహిళలు, రైతులు, యువత, అన్ని వర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే అప్పుల పాలు అవుతుందని గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఇవన్నీ నిశితంగా గమనిస్తున్నారనీ, మరోసారి చంద్రబాబుకు భంగపాటు తప్పదన్నారు.ఈ గడపగడపకూ కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, ఇడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాసరావు, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, మహిళా నాయకురాలు నున్న స్వాతిశ్రీదేవి, కోఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, మున్నుల జాన్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మహ్మద్ ఆరీఫ్, హిస్టరీ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ కైసర్, ఏఎంసీ డైరెక్టర్ జక్కుల బెనర్జీ, ఏలూరు టూటౌన్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ అమీనా అన్సారీ, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ రియాజ్ ఆలీఖాన్, కార్పొరేటర్లు జిజ్జువరపు విజయనిర్మల, తుమరాడ స్రవంతి, పిల్లంగోళ్ళ శ్రీదేవి, పాలిమేర దాసు, విప్ పైడి భీమేశ్వరరావు, దేవరకొండ శ్రీనివాస్, కత్తిరి రామ్మోహనరావు, కలవకొల్లు సాంబ, జయకర్, సన్నీ, లీగల్‌సెల్ ప్రత్తిపాటి తంబి, పార్టీ నాయకులు బండారు కిరణ్, నున్న కిషోర్, నిడికొండ నరేంద్ర, వైఎస్‌వీ శివరావు, జిజ్జువరపు రమేష్, కిలాడి దుర్గారావు, సుల్తానా, పార్వతి, పారిపిరెడ్డి నాగేశ్వరరావు, పిట్టా ధనుంజయ్, భారతి వెంకటరావు, పాలిమేర హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాతా రమాబాయి జయంతి



మాతా రమాభాయి, అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి మాతా రమాబాయి 125వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక నరసింహారావుపేటలోని ఎస్సీఆర్‌పీఎస్, ఏఐఏవై రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ మాట్లాడుతూ మాతా రమాబాయి శ్రమతో, తన భర్త అయిన ప్రపంచ మేధావి, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విదేశాల్లో ఎక్కువ డిగ్రీలు పూర్తి చేశారన్నారు. ఆరోజుల్లో రమాబాయి పేడ పోగు చేసి పిడకలు చరిచి అవి అమ్మగా వచ్చిన డబ్బులు అంబేడ్కర్‌కు పంపేవారని గుర్తు చేసారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సమాజ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించే విధంగా కృషి చేసిన గొప్ప త్యాగ శీలి మాతా రమాభాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా ఏఐఏవైఎస్ నాయకులు కొరబండి బాబూరావు, నమ్మిన నాగార్జున, పాలిమేర కిరణ్ కుమార్, పల్లా దినేష్, కనికెళ్లి రవిప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి



పునీత అన్నమ్మ దేవాలయాన్ని ప్రారంభిస్తున్న బిషప్ పొలిమేర జయరావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాజంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో శాంతియుత జీవనం సాగించాలని ఏలూరు పీఠాధిపతి బిషప్ పొలిమేర జయరావు అన్నారు. ఏలూరు మండలం మాదేపల్లి గ్రామంలో జాలిపూడి విచారణ పరిధిలో నూతనంగా నిర్మించిన పునీత అన్నమ్మ దేవాలయ ప్రతిష్టా మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందింపచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి నిత్యం దైవచింతనతో దినచర్యను ప్రారంభించడం ద్వారా సమాజంలో శాంతి సామరస్యాలు నెలకొంటాయన్నారు. తోటి వారిని ప్రేమించడం ద్వారా సోదరభావాన్ని పెంపొందించడం సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాథర్ జోసెఫ్ తోట, ఫాథర్ తోట అంతోని రాజు, ఫాథర్ పీ. బాల, ఫాథర్ జీ. మోజెస్, సెయింట్ ఆంథోని స్కూల్ కరస్పాండెంట్ తోట ఎడ్వర్డ్, సంఘ పెద్దలు, గ్రామ పెద్దలు, గురువులు, మఠ కన్యలు, విశ్వాసులు పాల్గొన్నారు.

## యువత వ్యక్తిత్వ వికాసాన్ని అభివృద్ధి చేసుకోవాలి



వివేకానందుని చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలనలో చేస్తున్న దృశ్యం

ఏలూరు (టూటౌన్): యువత వ్యక్తిత్వ వికాసం అభివృద్ధి చేసుకోవడం ద్వారా తమ ఎదుగుదలకు కృషి చేయాలని నెహ్రూ యువ కేంద్రం జిల్లా యూత్ ఆఫీసర్ డి.కిషోర్ అన్నారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం, ఏలూరు, యువజన సర్వీసుల శాఖ,సెట్ వెల్ ఆధ్వర్యంలో వేగవరంలోని హేలాపురి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాసం, కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే సమయాన్ని వెచ్చించాలన్నారు. కాంపీటేటివ్ పరీక్షల్లో ఏవిధంగా ప్రిపేర్ అవ్వాలో తెలియజేసారు. యువత భయం లేకండా ధైర్యంగా సమస్యలను అధిగమించాలని తద్వారా ఉద్యోగం సాధించడం సులభసాధ్యమవుతుందన్నారు. సెట్‌వెల్ సీఈఓ మెహర్‌రాజు మాట్లాడుతూ యువత కెరీర్ పట్ల చాలా ఆలోచించాలన్నారు. సరైన దిశలో తమ జీవితాన్ని మార్గ నిర్దేశం చేసుకోవాలన్నారు. అవగాహనా కార్యక్రమానికి ముందుగా స్వామి వివేకానంద చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో టూరిజం మేనేజర్ పట్టాభి, జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణరావు, కళాశాల ప్రొఫెసర్ శ్రీనివాస్, ఏవో కరుణానిధి, వివిధ విభాగాల శాఖాధిపతులు శ్యామల, శిరీషా, ఈశ్వరి, నెహ్రూయువ కేంద్రం వలంటీర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### దేవస్థానం ట్రస్టు బోర్డుల్లో యాదవులకు స్థానంపై హర్షం

ఏలూరు (టూటౌన్): ఇటీవల అన్నవరం, ద్వారకా తిరుమల దేవస్థానాల ట్రస్టు బోర్డుల్లో యాదవులకు స్థానం కల్పించడం పట్ల జిల్లా యాదవ సంఘం నాయకులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు. తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన బొద్దాని శ్రీనివాస్ భార్య జయలక్ష్మిని అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబరుగా నియమించారు.పెదవేగి మండలం వేగివాడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసి ముస్నే శ్రీను ద్వారకాతిరుమల ట్రస్టుబోర్డు మెంబరుగా నియమితులైనారు. ఎంతో ప్రముఖ దేవస్థానాలైన అన్నవరం, ద్వారకాతిరుమల దేవాలయాల ట్రస్టు బోర్డుల్లో యాదవులకు స్థానం కల్పించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు యాదవ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేసారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, నాయకులు ఆకుల గంగాధర్, కిలారపు బుజ్జి, గాళ్ల ప్రసాద్, బొట్టా అజయ్, మల్లిపూడి రాజు, కట్టా ఈశ్వరరావు, వీర్ల శరత్, కొలుసు సురేష్ ఉన్నారు.

## ప్రతి సినిమా ఓ స్వాతి ముత్యమే!!

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ప్రతి సినిమా ఓ స్వాతి ముత్యమేనని పారిశ్రామికవేత్త అంబికా కృష్ణ అన్నారు. ఇటీవల మృతి చెందిన చలనచిత్ర దర్శకుడు కే. విశ్వనాథ్ సంతాప సభ నగరానికి చెందిన హిందూ యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం స్థానిక వైఎంహెచ్ఏ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ 80వ దశకంలోనే తెలుగు చలనచిత్రాలను ఆస్కార్ స్థాయికి తీసుకువెళ్ళిన దర్శక దిగ్గజం విశ్వనాథ్ అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన ప్రతి చిత్రం ఒక దృశ్యకావ్యమన్నారు. హింసకు, అసభ్యతకు తావులేకుండా తెలుగు ప్రజల సంస్కృతిలో భాగమైన శాస్త్రీయ నృత్యాలు, సంగీతానికి ప్రాధాన్యతనిస్తూ ఆయన తీసిన చిత్రాలు ఇప్పటికీ తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నాయన్నారు. ఆయన చరిత్ర ముగిసిన అధ్యాయమని, తిరిగి రాయలేనిదన్నారు. ఆయన మృతి కేవలం చలనచిత్ర రంగానికే కాక తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు, తెలుగు కళలకు తీరని లోటన్నారు. తొలుత విశ్వనాథ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంతాప సభలో హిందూ యువజన సంఘం ప్రతినిధులు యర్రా సోమలింగేశ్వర రావు, కేవీ సత్యనారాయణ, వేమా కోటేశ్వర రావు, కానాల రమేష్, మజ్జి కాంతారావు, కేబీ రావు, ఎల్. వెంకటేశ్వర రావు, గాదంశెట్టి శ్రీనివాస్, దువ్వి హేమ సుందర్, ఆలిమిల్లి రంగ వరప్రసాద్, ఎం. సూర్యనారాయణ యాదవ్, గుడిపాటి లలిత, పార్వతి రామచంద్రన్, శ్రీశ్రీ విద్యా సంస్థల అధినేత ఎంబీఎస్ శర్మ, దువ్వి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పంచోపచార పూజలు



పంచోపచార పూజలో పాల్గొన్న భక్తులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన శ్రీ రామకోటి విశ్వశాంతి సమాజం ఆధ్వర్యంలో జరుగుతున్న 91వ శ్రీరామకోటి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం 7 గంటల నుంచి విశ్వశాంతి సమాజం సభ్యులు మౌనధ్యానం, భక్తిగీతాలపానలు, హరేరామ సంకీర్తనలు చేశారు. అనంతరం స్వామి వారికి సహస్రనామ పూజలు నిత్య హోమం చేసి స్వామి వారి నిత్య కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి దుర్గా సప్తశతి బృందం ఆధ్వర్యంలో దేవీ మహత్యం 13 అధ్యాయాల పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా 13 అధ్యాయాలకూ అమ్మవారికి పంచోపచార పూజలు వైభవంగా నిర్వహించారు. తొలుత అర్చక స్వాములు దివాకరుని వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి కాశీ విశ్వేశ్వర శర్మ విశేష పూజలు నిర్వహించగా శ్రీరామకోటి విశ్వశాంతి సమాజం అధ్యక్షుడు గాదంశెట్టి రమేష్ కార్యక్రమాలు పర్యవేక్షించారు.

# ఆర్యవైశ్యులకు అండగా సీఎం జగనన్న

ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని



ఎమ్మెల్యే ఆళ్ల నానిని సత్కరిస్తున్న అంబికా సంస్థల అధినేత అంబికా రాజా, చిత్రంలో అంబికా ప్రసాద్

ఏలూరు టౌన్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ సముచిత స్థానం కల్పిస్తున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని చెప్పారు. ఎమ్మెల్యే ఆళ్లనాని పవర్‌పేట ప్రాంతంలో మంగళవారం చేపట్టిన గడపగడపకూ కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులతో కొద్దిసేపు ఆత్మీయ భేటీ జరిగింది. అంబికా సంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, అర్బన్ బ్యాంకు చైర్మన్ అంబికా ప్రసాద్, ప్రముఖ వ్యాపార వేత్త, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబికా రాజా తదితర ప్రముఖులు ఎమ్మెల్యే నానిని ఘనంగా సత్కరించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు అండగా నిలుస్తున్నారని, ఆర్థికంగా వెనుకబడిన ఆర్యవైశ్య పేదలకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి భరోసా కల్పించారని తెలిపారు. ఏలూరు నియోజకవర్గంలోనూ ఆర్యవైశ్యులకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటాననీ, తన సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, ఇడా ఛైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సత్యవాడ దుర్గాప్రసాద్, నగర ఆర్యవైశ్య ప్రముఖులు మోటామర్రి సదానందం, ఎంటీవీ సత్యకుమార్, చక్కా రాజా, పయిడేటి రామారావు, చీమకుర్తి సాయికృష్ణ, చన్నా వెంకట రామయ్య, సొందూరి ఆంజనేయులు, మోతే చలపతిరావు, నేరేళ్ళ రాజేంద్ర, మద్దూరి రవి, గుడివాడ కిషోర్, పోకూరి శ్రీధర్, మడుపల్లి రత్నాకర్, గుడిమెట్ల అచ్యుత్, బాబు, జయశ్రీ, సూర్యవాటర్ గ్రూప్స్ గణేష్, కే.రమాదేవి తదితరులు ఉన్నారు.

## మద్దతు ధర గ్యారంటీ చట్టం తీసుకురావాలి



రైతు సంఘం సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు

గణపవరం : కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతు పండించిన పంటకు మద్దతు ధర ప్రకటించి, మద్దతు ధర అమలుకు గ్యారంటీ చట్టం తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సమావేశం డిమాండ్ చేసింది. మంగళవారం పిప్పరలో జరిగిన మండల రైతు సంఘం సమావేశంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చింతకాయల బాబూరావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో రైతుల వద్ద నుంచి సార్వా ధాన్యం పూర్తిగా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకుడు గుత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతుకు ధాన్యం సొమ్ములతో పాటు ఖర్చులు కూడా చెల్లించాలని, ఈ విషయంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. పి.నర్సింహమూర్తి, కేతాశ్రీనివాస్, ముప్పిడి సంజీవరావు, పెట్ట బాబూరావు, మండల రైతుసంఘం అధ్యక్షుడు మెంటే సూర్యారావు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

### ఏసీ బస్సులు..

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 28 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర) | 21.00 | 36 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 35 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 37 |

### సూపర్ లగ్జరీ

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 13 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 25 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 24 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4802 | 26 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 10 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ | 22.15 | 34820 | 25 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 09.00 | 4794 | 26 |
| ఏలూరు - విశాఖపట్నం | 12.00 | 4840 | 34 |
| ఏలూరు -విశాఖపట్నం | 22.00 | 4838 | 32 |
| ఏలూరు - తిరుపతి | 16.00 | 4830 | 33 |

### మట్టి అక్రమ తవ్వకాలు నిలుపుదల చేయాలని వినతి

ఉంగుటూరు : అటవీభూముల్లో జరుగుతున్న అక్రమ మట్టితవ్వకాలు నిలుపుదచేయాలని కోరుతూ వనసంరక్షణ సమితి సభ్యులు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందచేశారు. వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడుతూ పెదవెల్లమిల్లి, చిన్న వెల్లమిల్లి పరిధిలో ఉన్న వీఎస్ఎస్ భూముల్లో అక్రమార్కులు మట్టిని తవ్వుతున్నారని దీనికి అటవీశాఖ అధికార్లు సహకరిస్తున్నారని ఆరోపించారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని మోటార్‌సైక్లిస్ట్ మృతి

ఉంగుటూరు : జాతీయ రహదారిపై కైకరం - పూళ్ల గ్రామాల మధ్య గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ మోటార్‌సైక్లిస్ట్ మృతి చెందాడు. ఈ ప్రమాదం సోమవారం అర్ధరాత్రి జరిగింది. వివరాల ప్రకారం భీమడోలు మండల అర్జవారిగూడెంకు చెందిన మెరుగుజాన్‌రాజు దైవమని (48) భీమవరం వెళ్లి తిరిగి వస్తుండగా కైకరం టన్నెలు ప్రాంతంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో జాన్‌రాజు అక్కడికక్కడే మృతిచెందాడు. అతనికి భార్య కమల, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. చేబ్రోలు ఎస్సై స్వామి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

### పాల వెల్లువ ద్వారా ఆర్థిక స్వావలంబన

భీమడోలు : జగనన్న పాల వెల్లువ ద్వారా పాడి రైతులు ఆర్థిక స్వావలంబన సాధిస్తారని జిల్లా డీసీవో ప్రవీణ అన్నారు. పోలసానిపల్లి, గుండుగొలను గ్రామాల్లో పనిచేయని పాల కేంద్రాలను పునః ప్రారంభించేందుకు సంబంధిత ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్‌తో కలిసి ఆమె సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీవో ప్రవీణ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు వ్యక్తులకు కాకుండా ప్రభుత్వ డెయిరీ అమూల్‌కు పాలను విక్రయించాలన్నారు. పోలసానిపల్లి, గుండుగొలను గ్రామాల్లో ఈనెల 11వతేదీ నుంచి రైతుల నుంచి పాలను సేకరించాలన్నారు. కార్యక్రమంలో పోలసానిపల్లి సర్పంచ్ షేక్ రహీమాబేగం హసేనా, గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ, ఏపీఎం పి.సురేష్‌కుమార్, గ్రామకార్యదర్శులు ఎస్.ఠాగూర్, మురళీకృష్ణ, పశువైద్యాధికారులు, అమూల్ సూపర్‌వైజర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### మునగకు మొక్కల పంపిణీ

భీమడోలు : బహుళ ఔషధ ప్రయోజనాలు కలిగిన మునగ చెట్లను ప్రతి ఇంటా పెంచి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని జిల్లా డ్వామా పీడీ కె.రాంబాబు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో మంగళవారం భీమడోలు నర్సరీలో డ్వామా ఆధ్వర్యంలో సిద్ధం చేసిన మునగ మొక్కలను మహిళలకు పంపిణీ చేశారు. సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన డ్వామా పీడీ కె.రాంబాబు మాట్లాడారు. జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగా, ఎంపీడీవో జీఎల్ఎన్‌వీ రాఘవన్, ఏపీవో కె.పద్మ, ప్లాంటేషన్ జిల్లా మేనేజర్ వెంకటలక్ష్మీ, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, గ్రామకార్యదర్శి నందేటి ఠాగూర్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

### పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

పెదవేగి : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం గ్రామంలో మండలంలోని రామశింగవరం గ్రామంలో కోళ్లఫారం వద్ద మంగళవారం రాత్రి పంపన బాలాజీ(30) పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయాన్ని గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పెదవేగి ఎస్సై లక్ష్మణ్ చెప్పారు.

### సచివాలయ ఉద్యోగికి సత్కారం

ఉంగుటూరు : జగనన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమంలో భాగంగా గొల్లగూడెం గ్రామ పంచాయతీలో మంగళవారం డస్ట్‌బిన్‌లు పంపిణీ చేశారు. తడిచెత్త, పొడి చెత్త సేకరణకోసం పలువురు దాతల సాయంతో కొనుగోలు చేసిన డస్ట్‌బిన్‌లను గ్రామస్తులకు అందజేశారు. అనంతరం సర్పంచ్ కరపా వెంకట శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇటీవల ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసాపత్రం అందుకున్న సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ సీహెచ్ ప్రసన్న లక్ష్మిని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటరమణ, ఈవోపీఆర్‌డీ షంషుద్దీన్, సొసైటీ డైరెక్టర్ దాసరి సత్యనారాయణ, మలకలపల్లి నాగేశ్వరరావు, ఈదల రమేష్, కాండ్రు రాము, కడారి నరసింహమూర్తి, విడియాల శ్రీను, దాసరి రాజశేఖర్, గన్నమని తులసీదాసు, పాల్గొన్నారు.